# రుతు రాజ్ స్థానంలో మోస్ట్ అండర్ టాలెంటెడ్ ప్లేయర్.. తెలుగోడికి చాన్సుందా



ఐపీఎల్ లో మోస్ట్ సక్సెస్ ఫుల్ జట్టు అయిన చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం తీవ్ర కష్టాల్లో ఉంది. గెలిపించే బ్యాట్స్ మెన్ లేరు.. మ్యాచ్ ను మలుపుతిప్పే బౌలర్లు లేరు.. ఆల్ రౌండర్లు ఆదుకోవడం లేదు.. వీటికితోడు కెప్టెన్ ఏకంగా గాయంతో లీగ్ నుంచే ఔట్ అయ్యాడు. మరి అతడి స్థానాన్ని భర్తీ చేసేది ఎవరు..? తెలుగు కుర్రాడికి చాన్సుందా?చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మోచేతి గాయంతో ఐపీఎల్ 18వ సీజన్ మిగతా మ్యాచ్ లకు దూరమయ్యాడు. అసలే బ్యాటింగ్ బలహీనత వేధిస్తున్న చెన్నైకి రుతురాజ్ లేకపోవడం పెద్ద లోటు.రచిన్ రవీంద్ర, డెవాన్ కాన్వే ప్రస్తుతం చెన్నై జట్టు ఇన్నింగ్స్ ఓపెన్ చేస్తున్నారు. వాస్తవానికి రుతురాజ్ స్వయంగా ఓపెనర్. అయితే జట్టు అవసరాల రీత్యా అతడు వన్ డౌన్ లో వస్తున్నాడు. సరైన ఓపెనర్ ఉంటే రచిన్ ను నాలుగో స్థానంలో ఆడించేందుకు చెన్నై యోచన చేస్తుందేమో?రుతురాజ్ దూరమైన నేపథ్యంలో చెన్నై ఎవరిని తీసుకుంటుందా? అని ఆసక్తి నెలకొంది. దీనిప్రకారం అయితే, ముంబైకి చెందిన టీమ్ ఇండియా మాజీ బ్యాట్స్ మన్ పృథ్వీ షాను ఎంపిక చేస్తారని తెలుస్తోంది. అతడిని మెగా వేలంలో ఎవరూ కొనలేదు. రూ.75 లక్షలే అయినప్పటికీ ఫామ్ లో లేకపోవడం, ప్రవర్తన బాగోకపోవడంతో షాను ఏ జట్టూ తీసుకోలేదు. రుతురాజ్ బదులు చెన్నై షాను తీసుకుంటుందని చెబుతున్నారు.ఇక రుతురాజ్ స్థానాన్ని షాతో భర్తీ చేసినా తుది జట్టులో మాత్రం అతడికి చోటు కష్టమే. ఎందుకంటే చెన్నై చూపంతా 17 ఏళ్ల ముంబై కుర్రాడు ఆయుష్ మాత్రేపై ఉందట. ఓపెనింగ్ బ్యాటర్ అయిన మాత్రేను చెన్నై గత వారమే తమ ప్రాక్టీస్ లో చేర్చింది. మెగా వేలంలో అతడిని ఎవరూ కొనలేదు. అయితే, చిన్న వయసులోనే ప్రతిభావంతుడైన బ్యాటర్ గా పేరుతెచ్చుకున్న మాత్రేను ఆడించే యోచనలో ఉంది.ఇక చెన్నై జట్టులో ఉన్న తెలుగోడు షేక్ రషీద్. రూ.30 లక్షల ధరకు అతడిని చెన్నై రెండేళ్లుగా తీసుకుంటోంది. మ్యాచ్ మాత్రం ఆడించడం లేదు. ఇప్పుడు రషీద్ కు అవకాశం దొరుకుతుందా? అనేది చూడాలి. అచ్చమైన క్రికెట్ షాట్లు ఆడే రషీద్ టి20ల్లో ఆసక్తికరం.

# 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్.. బరిలో మొత్తం ఆరు జట్లు.. భారత్ కు చోటుదక్కుతుందా



%శ్రీ్రఎఎజూఅఎం ఎతీఅఎఎవ్ అఅఎఋ%: లాస్ ఏంజిల్స్ లో జరిగే 2028 ఒలింపిక్స్ లో క్రికెట్ ను టీ20 ఫార్మాట్‌లో కొనసాగించనున్నారు. పురుషులు, మహిళల పోటీలలో ఆరు జట్లు పోటీపడనున్నాయి. తాజాగా ఒలింపిక్ కమిటీ సంబంధిత వివరాలు అధికారికంగా ప్రకటించింది.ఒలింపిక్స్ ప్రపంచ దేశాల వేలాది మంది అథ్లెట్లను ఒకచోటకు చేర్చుతుంది. క్రీడల ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. అలాగే, భాష, సంస్కృతి, రాజకీయ వైవిధ్యాలు, విభేదాలను పక్కకుజరిపి ఉమ్మడి క్రీడా స్ఫూర్తితో ప్రపంచ ప్రజలను కలుపుతుంది. ఒలింపిక్స్ ఆతిథ్య నగరానికి పర్యాటకం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉద్యోగ కల్పన వంటి అనేక ఆర్థిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది.అలాంటి ఒలింపిక్స్ గేమ్స్ కు మరోసారి లాస్ ఏంజిల్స్ వేదికకానుంది. 2028 లాస్ ఏంజిల్స్ జరిగే ఒలింపిక్స్ గేమ్స్ లో క్రికెట్ ను కూడా చేర్చారు. అధికారికంగా ఒలింపిక్స్ కమిటీ ఈ వివరాలు పంచుకుంది. దీంతో ప్రపంచ క్రికెట్ దేశాలు ఈ విభాగంలో మెడల్ పై కన్నేశాయి.ఒలింపిక్స్‌లోకి క్రికెట్ చాలా కాలం తర్వాత తిరిగి వస్తోంది. చివరిసారిగా 1900 పారిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ ను ఆడారు. ఆ తర్వాత మళ్లీ ప్రతిపాదనలు వచ్చిన ఒలింపిక్స్ లో క్రికెట్ ను చూడలేకపోయాం. అయితే, ఇప్పుడు లాస్ ఏంజిల్స్‌లో 2028లో జరిగే ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను మళ్లీ ప్రవేశపెట్టనున్నారు. 2028 ఒలింపిక్స్‌లో పురుషులు, మహిళల విభాగంలో క్రికెట్ ను చేర్చారు. గతంలో జరిపిన సుదీర్ఘ ఫార్మాట్ పోటీలకు భిన్నంగా ఈ సారి టీ20 ఫార్మాట్‌లో క్రికెట్ పోటీలు ఉంటాయి. పురుషులు, మహిళల విభాగం నుంచి 6 జట్లు పాల్గొంటాయి, ప్రతి జట్టులో 15 మంది ఆటగాళ్ళు ఉంటారు. ఈ వివరాలను ఒలింపిక్స్ నిర్వాహకులు అధికారికంగా వెల్లడించారు. 1900లో పారిస్ ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్ చివరిసారిగా కనిపించింది. ఇక్కడ గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ రెండు జట్లు మాత్రమే తలపడ్డాయి. వీటి మధ్య ఒకే ఒక్క మ్యాచ్ జరిగింది. అదికూడా టెస్టు ఫార్మాట్ లో రెండు రోజుల మ్యాచ్ జరిగింది. అయితే, దానికి అధికారిక టెస్టుగా గుర్తింపును ఇవ్వలేదు.ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, ఇండియా, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీస్, జింబాబ్వేలు అంటే మొత్తం 12 పూర్తి సభ్య దేశాలు ఉన్నాయి. అలాగే, మరో 94 దేశాలు అసోసియేట్ సభ్య దేశాలు కూడా ఉన్నాయి.కానీ, కేవలం ఆరు జట్లకు మాత్రమే లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ లో చోటు దక్కనుంది. దీంతో ఏ దేశాలు పాల్గొంటాయనే ఉత్కంఠ నెలకొంది. ఎందుకంటే రాబోయే ఒలింపిక్స్ లో క్రికెట్ టోర్నమెంట్‌కు అర్హత ప్రమాణాలు ఇంకా ప్రకటించలేదు. కానీ ఆతిథ్య దేశంగా యూఎస్ఏ ఇందులో చోటుదక్కించుకోనుంది. కాబట్టి ఇంకా ఐదు జట్లు ఏవో తేలాల్సి ఉంది. ప్రస్తుతం వివిధ దేశాల్లో క్రికెట్ ప్రభావాన్ని, ఐసీసీలో వాటి ప్రాముఖ్యతను గమనిస్తే భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లకు లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ లో చోటుదక్కవచ్చు.1900 ఒలింపిక్స్‌లో "బ్రిటీష్ ఇండియా"గా భారత్ ఒక అథ్లెట్‌ను పంపింది. అతను అథ్లెటిక్స్‌లో రెండు వెండి పతకాలు సాధించాడు. ఇక ఇటీవల ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లో భారత మహిళలు,

పురుషుల జట్లు మంచి ప్రదర్శన ఇచ్చాయి. కాబట్టి ఒలింపిక్స్‌లో కూడా పతకాలు సాధించే అవకాశం ఉంది. ప్రపంచ క్రీడా సంగ్రామ వేదికపై మరోసారి క్రికెట్ కూడా అందరినీ అలరించడానికి సిద్ధంగా ఉంది.

# అవును ఇది నా అడ్డా.. ఎలా ఆడాలో తెలుసు

## : కేఎల్ రాహుల్



చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో ఓటమిని ఎదుర్కొంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 24వ మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తో రాయల్ ఛాలెజంర్స్ బెంగళూరు తలపడింది. బ్యాటింగ్, బౌలింగ్ తో అదరగొడుతూ ఆర్సీబీని డీసీ 6 వికెట్ల తేడాతో ఓడించింది.ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 163 పరుగులు చేసింది. 164 పరుగుల టార్గెట్ తో బ్యాటింగ్ కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ 17.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 169 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. అయితే, ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ ఆర్సీబీ ఓడిపోవడానికి ప్రధాన కారణం కేఎల్ రాహుల్. ఆరంభంలో వికెట్లు కోల్పోయి ఇబ్బంది పడుతున్న సమయంలో క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్ అద్భుతమైన నాక్ తో చివరివరకు క్రీజులో ఉండి ఢిల్లీ క్యాపిటల్స్ కు విజయాన్ని అందించాడు.

తన సొంత గ్రౌండ్ లో కేఎల్ రాహుల్ కు ఎలా ఆడాలో తెలుసు. చాలా సంవత్సరాలుగా ఇదే గ్రౌండ్ లో క్రికెట్ ఆడాడు. ఆ సౌకర్యాలను ఉపయోగించుకుని కీలకసమయంలో క్రీజులో నిలబడి విన్నింగ్ నాక్ ఆడాడు. కేఎల్ రాహుల్ 53 బంతుల్లో 93 అజేయ ఇన్నింగ్స్ తో ఢిల్లీని గెలిపించాడు. ఆర్సీబీని హోం గ్రౌండ్ లో ఓడించాడు. మొత్తంగా ఆర్సీబీపై తన అధిపత్యాన్ని మరోసారి ప్రదర్శించాడు. ఆర్సీబీ అంటే చాలు అద్భుత ఇన్నింగ్స్ లు ఆడే కేఎల్ రాహుల్.. 16 ఇన్నింగ్స్‌లలో ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలతో 741 పరుగులు చేశాడు.మ్యాచ్ తర్వాత జరిగిన ప్రెజెంటేషన్‌లో కేఎల్ రాహుల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్న తర్వాత.. గ్రౌండ్ ను ఎలా ఉపయోగి ంచు కున్నాడో, ఎలా ఈ సూపర్ నాక్ ఆడాడో వివరించాడు. ఆ రోజు అది కొంచెం గమ్మత్తైన వికెట్ అనీ, డీసీ బౌలింగ్ చేస్తున్నప్పుడు స్టంప్స్ వెనుక ఉండటం వల్ల ట్రాక్ గురించి మరింత తెలుసుకోవ డానికి చెప్పాడు.

# ఐపీఎల్ నుంచి బయటకు రావాలనుకోవడం సరైన నిర్ణయమే..

## నిషేధంపై హ్యారీ బ్రూక్ రియాక్షన్



ఐపీఎల్ నుంచి నిషేధం ఎదుర్కొన్న తొలి క్రికెటర్ హ్యారీ బ్రూక్. గతేడాది జరిగిన మేగా వేలంలో హ్యారీ బ్రూక్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు రూ.6.5 కోట్లకు దక్కించుకుంది. అయితే వేలం తర్వాత ఈ సీజన్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని బ్రూక్ నిర్ణయించుకున్నాడు. దీంతో ఐపీఎల్ నిబంధనల ప్రకారం బ్రూక్‌పై రెండేళ్ల పాటు నిషేధం విధించింది.ఇంగ్లండ్ యువ క్రికెటర్ హ్యారీ బ్రూక్ పై నిషేధం విధిస్తూ ఐపీఎల్ తీసుకున్న నిర్ణయం సంచలనంగా మారింది. ఐపీఎల్ నుంచి నిషేధం ఎదుర్కొన్న తొలి క్రికెటర్ హ్యారీ బ్రూక్ కావడం గమనార్హం. గతేడాది జరిగిన మేగా వేలంలో హ్యారీ బ్రూక్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు రూ.6.5 కోట్లకు దక్కించుకుంది. అయితే వేలం తర్వాత ఈ సీజన్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని బ్రూక్ నిర్ణయించుకున్నాడు. దీంతో ఐపీఎల్ నిబంధనల ప్రకారం బ్రూక్‌పై రెండేళ్ల పాటు నిషేధం విధించింది.ఈ నిషేధంపై పలువురు మాజీ క్రికెటర్లు స్పందించారు. అయితే బ్రూక్ నుంచి మాత్రం స్పందన రాలేదు. తాజాగా ఓ గురించి మాట్లాడాడు.

# ముంబై ఇండియన్స్ ఆల్ రౌండర్ కు బిగ్ షాక్ లీగ్ నుంచి ఏడాది బ్యాన్



ముంబై ఇండియన్స్ ప్లేయర్?, సౌతాఫ్రికా ఆల్?రౌండర్ కార్బిన్ బాష్ కు భారీ షాక్ తగిలింది. అతడిని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, పాకిస్థాన్ సూపర్ లీగ్ నుంచి ఏడాది పాటు బ్యాన్ చేసింది. ఈ మేరకు సంచలన నిర్ణయం తీసుకుంది పాకిస్థాన్ క్రికెట్ బోర్డు. దీంతో కార్బిన్ బాష్ పాకిస్థాన్ సూపర్ లీగ్?లో ఏడాది పాటు పాల్గొనలేడు.కార్బిన్ బాష్ ను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బ్యాన్ చేయడానికి గల కారణం.. కార్బిన్ బాష్ ఇటీవల పీఎస్?ఎల్?ఫ్రాంచైజీ అయిన పెష్?వార్ జల్మీకు ఎంపికయ్యాడు. అదే సమయంలో ముంబై ఇండియన్స్ ప్లేయర్ లిజార్డ్ విలియమ్స్ గాయం కారణంగా లీగ్ కు దూరం అయ్యాడు. దీంతో కార్బిన్ బాష్?ను రీప్లేస్ మెంట్ గా తీసుకుంది.అయితే పాకిస్థాన్ సూపర్ లీగ్, ఇండియన్ ప్రిమియర్ లీగ్ ఓకే సారి జరుగుతున్నాయి. ఈ రెండు టోర్నీలు ఒకేసారి జరుగుతుండడం వల్ల కార్బిన్ బాష్ ఐపీఎల్ కు అధిక ప్రాధాన్యం ఇచ్చాడు. ఈ క్రమంలో పీఎస్?ఎల్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాడు. దీంతో ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు గాను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అతడికి లీగల్ నోటీసులు పంపింది. అలాగే కార్బిన్?పై ఏడాది నిషేధం విధించింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయంపై కార్బిన్ బాష్ స్పందించాడు. పీఎస్?ఎల్ నుంచి వైదొలగినందుకు అక్కడి అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. 'పాకిస్థాన్ సెలబ్రిటీ లీగ్ ను తక్కువ చేయడం నా ఉద్దేశం కాదు. ముంబై ఇండియన్స్ బలమైన ఐపీఎల్ జట్టు మాత్రమే కాదు. ఇతర లీగ్?లో కూడా ముంబై ఫ్రాంచైజీలు ఉన్నాయి. అందుకే నా భవిష్యత్?కోసం ఈ నిర్ణయం తీసుకున్నా' అని బాష్ పేర్కొన్నాడు.

# వోడ్కా లవర్స్‌కి నోరూరాల్సిందే.. స్ప్రైట్, వాటర్‌మిలాన్ ఫ్లేవర్‌తో కొత్త డ్రింక్



ఆల్కహాల్ ప్రియులు ఎంతో ఇష్టంగా తీసుకునే డ్రింక్‌లో వోడ్కా ఒకటి. మార్కెట్లో ఇప్పటికే వోడ్కాను పలు ఫ్లేవర్స్‌లో తీసుకొచ్చారు. అయితే తాజాగా సరికొత్త ఫ్లేవర్‌ను లాంచ్ చేశారు. ప్రస్తుతం యూకేలో అందుబాటులోకి వచ్చిన ఈ డ్రింక్ త్వరలోనే ప్రపంచమంతా తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయి. కొకా కోలా యూరోపాసిఫిక్ పార్టనర్స్ 'అబ్సలూట్ వోడ్కా అండ్ స్ప్రైట్ వాటర్‌మెలాన్' పేరుతో టిన్స్‌ను ప్రవేశపెట్టింది. కొకా–కోలా యూరోపాసిఫిక్ పార్టనర్స్ తాము తయారుచేస్తున్న రెడీ టు డ్రింక్ పానీయాల విభాగాన్ని విస్తరిస్తూ, కొత్తగా అబ్సలూట్ వోడ్కా అండ్ స్ప్రైట్ వాటర్‌మెలాన్ వేరియంట్‌ను విడుదల చేసింది. యూకే వ్యాప్తంగా 250 మిల్లీలీటర్ల టిన్స్‌లో లభిస్తోంది. ఇందులో స్ప్రైట్‌కు ప్రత్యేకమైన రుచికి తోడుగా అబ్సలూట్ వోడ్కా స్మూత్‌నెస్ ఉంటుంది. వాటర్‌మెలాన్ ఫ్లేవర్‌ను కూడా ఇందులో మిక్స్ చేశారు. ఈ కొత్త వేరియంట్‌కు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. 84% మంది వీటిని కొనుగోలు చేయాలనే ఉత్సాహాన్ని చూపించినట్లు సర్వేలో వెల్లడైంది. ఇక టిన్ డిజైన్‌ను కూడా చాలా ప్రత్యేకంగా చేశారు. విభాగానికి అసోసియేట్ డైరెక్టర్‌గా ఉన్న ఎలైన్ మహర్ మాట్లాడుతూ.. 'ఈ ఏడాది మేము విభాగంలో కొత్తదనం వైపు అడుగులు వేస్తున్నాం. వాటర్‌మెలాన్ వేరియంట్‌ను పరిచయం చేయడం ఒక గేమ్ చేంజర్. ఇది కేవలం అబ్సలూట్ వోడ్కా అండ్ స్ప్రైట్‌కే కాదు, మొత్తం కేటగిరీకే కొత్త ఊపును ఇస్తుంది' అని చెప్పుకొచ్చారు. ఆమె ఇంకా మాట్లాడుతూ.. 'వోడ్కా నుంచి ఇప్పటికే వచ్చిన రడీ టూ డ్రింక్స్‌కి ప్రాధానత్య ఉంది. లెమన్ లైమ్ మిక్సర్ స్ప్రైట్‌కు మంచి ప్రజాదరణ లభించింది.

ఇప్పుడు వాటర్‌మెలాన్ వంటి ఫ్రూటీ ఫ్లేవర్ చేర్చటం వల్ల మేము 'ఫ్లేవర్ ఇన్నొవేషన్' అనే విభాగంలో ముందంజలో ఉన్నాం" అన్నారు. ఫ్రెండ్స్‌తో కలిసి సమ్మర్‌లో ఆనందంగా గడపడానికి, ఫెస్టివల్స్ నుంచి చిల్‌నైట్స్ వరకూ.. అబ్సలూట్ వోడ్కా అండ్ స్ప్రైట్‌ను కొత్తగా ఆస్వాదించేందుకు ఇది సరైన ఎంపిక" అని ఆమె చెప్పుకొచ్చారు.

# వామ్మో.. సాయంతో బిడ్డ పుట్టిందా టెక్నాలజీనా ఇంత అడ్వాన్స్ ఐపోయిందా

కృత్రిమ విధానంలో పిల్లలు పుట్టించే పద్ధతులు ఇప్పుడు మరింత అడ్వాన్స్ అయ్యాయి. ఎందుకంటే వాటికి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తోడైంది. సాయంతో ప్రపంచంలోనే తొలిసారి శిశువు జన్మించింది. ఇది ఎక్కడ జరిగింది డాక్టర్లు ఎలాంటి విధానాలు పాటించారు? తదితర ఆసక్తికర విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం. మనిషిగా పుట్టిన తర్వాత చదువు, ఉద్యోగం, పెళ్లి, పిల్లలు, మళ్లీ వాళ్ల చదువులు, ఉద్యోగాలు, పెళ్ళిళ్లు.. ఇదే రొటీన్ లైఫ్. ఈ భూమ్మీద మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరూ చేసే పనే ఇది. ఈ సైకిల్ లో ఏ ఒక్కటి మిస్ అయినా లైఫే పోయినంత ఫీలైపోతుంటారు. చాలా మంది ఉద్యోగాలు రాక బాధపడుతుంటారు. మరికొందరు పెళ్లిళ్లు కావడం లేదని చింతిస్తుంటారు. ఇంకొందరు పెళ్లి అయినా పిల్లలు పుట్టడం లేదని దిగులు చెందుతుంటారు. పూర్వం పిల్లలు పిల్లలు లేకపోతే బంధువుల పిల్లలను దత్తత తీసుకొనే



వారు. ఇప్పుడు అలాంటివి లేకుండా పిల్లలు లేని వారి కోసం కృత్రిమ విధానంలో పిల్లలు పుట్టించే అనేక పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. సరోగసీ, ఐసీఎస్‌సీ, ఐవీఎఫ్, ఐయూఐ తదితర పద్ధతులు ఉన్నాయి. ముఖ్యంగా ప్రస్తుతం విధానం బాగా ప్రచారంలో ఉంది. ఇది అప్డేటెడ్ విధానం కూడా. ఈ పద్ధతిలో ఆడవారి అండాలను బయటకు తీసి, మగవారి వీర్యంతో ప్రయోగశాలలో ఫలదీకరణం చేస్తారు. ఇలా ఏర్పడిన ఎంబ్రియోలను ఆడవారి గర్భాశయంలో ప్రవేశ పెడతారు. దీన్ని టెస్ట్ ట్యూబ్ బేబీ అని కూడా అంటారు. ఇప్పుడు ఈ టెక్నాలజీకి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ తోడైంది. దీని ద్వారా అత్యంత పకడ్బందీగా పిండోత్పత్తి చేశారు. ఇలా ప్రపంచంలోనే మొదటి సారి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో విధానంలో శిశువు జన్మించింది. ఈ అరుదైన సంఘటన మెక్సికోలోని హోప్ ఐవీఎఫ్ సెంటర్ లో జరిగింది. సాధారణంగా అండంలోని స్పెర్మ్ ను ఇంజెక్ట్ చేస్తారు. ఈ విధానాన్ని ఇంట్రాసైటో ప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజెక్షన్ అంటారు. ఈ విధానంలో 23 దశలు ఉంటాయి. వాటన్నింటినీ డాక్టర్లు చాలా జాగ్రత్తగా పర్యవేక్షిస్తారు. ఈ విధానానికి బదులు ఇక్కడ ఆటోమేటెడ్ సిస్టమ్ ను ఉపయోగించారు. ఇలా చేయడం వల్ల విధానంలో జరగాల్సిన 23 దశలు డాక్టర్లు, నిపుణుల సాయం అవసరం లేకుండానే ఆటోమేటిక్ గా పూర్తయ్యాయి. ఆటోమేటెడ్ సిస్టమ్ ద్వారా పిండోత్పత్తి ప్రక్రియకు కేవలం 9 నిమిషాల 56 సెకన్లు మాత్రమే సమయం పట్టిందని హోప్ ఐవీఎఫ్ సెంటర్ సిబ్బంది తెలిపారు. మరి ఈ విధానం అన్ని దేశాల్లోనూ అందుబాటులోకి వస్తే పిల్లలు కలగలేదన్న బాధ చాలా మంది తల్లిదండ్రులకు ఉండదు.

